**Islam ka Mutaala Aap Kyom Kare?**
**(Telugu)**

# ఇస్లాం అధ్యయనం ఎందుకు చేయాలి?


మూలం

**సులైమాన్ ఖాసిమి ఫరూఖాబాది**

అనువాదం

**అబ్దుల్ వాహెద్**



**తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్**
సందేశభవనం, లక్కడ్‌కోట్,
హైదరాబాద్-500 002.




**Islam Adhyayanam Yenduku Cheyali?**
**Islam ka Mutaala Aap Kyom Kare?** (Telugu)


**TIP Series No.** : **112**

Written by : Sulaiman Qasimi Farooqabadi

Translated by : Abdul Wahed



All Rights Reserved with Publishers



First Edition : July 2003

Copies : 2000

**Price** : **Rs. 8**

ISBN : 81-88241-07-5

Published by : Telugu Islamic Publications
Sandesha Bhavanam,
Lakkadkot, Chatta Bazar,
Hyderabad-500 002. India.
Phone: 24564583
Fax : +91 +040 + 24576237
e-mail: tiphyderabad@rediffmail.com

Typeset by : Geeturai Graphics
Lakkadkot, Hyderabad-2.

Printed at : : Cosmic Printers
Lakkadkot, Hyderabad-2.

అనంతకరుణామయుడు
అపార కృపాశీలుడు అయిన
అల్లాహ్ పేరుతో

*అనంతకరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో*

# ఇస్లామ్ అధ్యయనం ఎందుకు చేయాలి?

నేడు కూడా ప్రపంచంలో సత్యాన్ని అన్వేషించే వారు, సత్యాన్ని గ్రహించ డానికి పరితపించేవారు అనేక మంది ఉన్నారు. అలాంటి సత్యాన్వేషకుల కోసం కొన్ని మాటలు చెప్పదలిచాను. ఈ మాటలపై నిజాయితీగా ఆలోచించి, నిష్పక్షపాతంగా సత్యాన్వేషణలో ఒక నిర్ణయానికి రావచ్చు.

ఇస్లాం అందరి ధర్మం.

విశ్వప్రభువు సృష్టించిన గాలి, అగ్ని, నీరు, వెలుగు, వేడి, వగైరాలు ఏ ఒక్కరి సొంతం కావు. వీటన్నింటికి యజమాని, సృష్టికర్త ఒక్కడే. ఇవన్నీ సమస్త మానవాళి కోసం ఉన్నాయి. అందరూ వీటిని ఉపయోగించుకుని ప్రయోజ నాలు పొందవచ్చు.

సూర్యచంద్ర నక్షత్రాలు, గ్రహాలు, నదులు, పర్వతాలు, జంతుజాలం, వృక్షజాలం, నిర్జీవపదార్థాలు, ఈ సృష్టిజాలం ఏ ఒక్కరి సొంతం కాదు. ప్రతిఒక్కరికి వీటిపై హక్కు ఉంది. ప్రతి మనిషి వీటి ద్వారా ప్రయోజనం పొంద వచ్చు. భూమి లోపల ఉన్న ఖనిజ సంపదలు, బొగ్గుగాని, బంగారంగానీ అలాంటి ఇతర సంపదలు, ఖనిజాలు గాని ఏ ఒక్కరి సొంత ఆస్తులు కావు. ఈ జాతీయ సంపదపై ప్రతి మనిషికి, ప్రతి వర్గానికి హక్కు ఉంది. ఆదేవిధంగా విశ్వప్రభువు పంపిన ధర్మం, ఆయన పంపిన సందేశం, ఆయన పంపిన జీవిత శాసనాలు, ఆయన పంపిన జీవన సంవిధానం కూడా అందరి సొత్తు. దీనిని ఉపయోగించుకుని ప్రయోజనం పొందే హక్కు అందరికి ఉంది.



గాలి, నీరు, అగ్ని, వెలుగు, వేడి ఇవన్నీ తన సొంత ఆస్తి అని ఎవరైనా చెబితే, సూర్యచంద్రులు, నదులు, పర్వతాలు, జంతుజాలం, వృక్షజాలం, ఖనిజసంపదలన్నీ తనవే అని వాదిస్తే అలాంటి మాటలను, అలాంటి వాదన లను ఎవరన్నా ఒప్పుకుంటారా! విశ్వప్రభువు సమస్త మానవాళికోసం సృష్టించిన ఈ పంచభూతాలు, సహజసంపదలపై హక్కును వదులు కుంటారా! ఈ దౌర్జన్యాన్ని మౌనంగా భరిస్తారా!?

ఎవరూ ఒప్పుకోరు. ఎవరూ భరించరు. అదే విధంగా దేవుడు పంపిన దర్మం, దేవుడు పంపిన మార్గదర్శనం, ఆయన పంపిన హితబోధ కూడా అందరికీ చెందినదిగా భావించాలి. అందరూ దీని ద్వారా ప్రయోజనం పొంద డానికి ప్రయత్నించాలి. అందుగ్గాను ఇస్లాంను అధ్యయనం చేయాలి. ఇస్లాం కేవలం ముస్లిములదే అని ఎందుకు భావిస్తున్నారు? ఇస్లాం కేవలం ముస్లి ముల ధర్మం అన్న అపోహలో ఎందుకు ఉన్నారు?

ఇస్లాం అందరి సంపద. అందరికీ సమానహక్కు ఉన్న ఈ సంపదను, ఒక ప్రత్యేక వర్గానికి చెందినదిగా భావించి మీరు వదులుకుంటే అది మీకే నష్టదాయకం. ఆ నష్టాన్ని మీరే భరించవలసి ఉంటుంది.

దేవుడు అందరి పోషకుడని, అందరికీ స్వామి, అందరి ప్రభువు అని చెబుతుంది దివ్య ఖుర్ఆన్. అల్లాహ్ అంటే ఒకేఒక్క దేవుడని అర్థం. ఆ ఒకేఒక్క దేవుడు కేవలం ముస్లిములకే సొంతం కాదు.

ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం అందరికీ కారుణ్యమూర్తి అని ఖుర్ఆన్ చెబుతుంది. ఆయన కేవలం ముస్లిములకు మాత్రమే సొంతం కాదని చెబుతుంది దేవుని గ్రంథం ఖుర్ఆన్. దేవుని హితబోధ సమస్త మానవాళి కోసం అవతరించిందని, ముస్లిములకు మాత్రమే పరిమితం కాదని కూడా చెబుతుంది. అల్లాహ్ - అంటే ఒకేఒక్క దేవుడు -అందరి ప్రభువు అని ముహమ్మద్ (స) అందరికీ కారుణ్యమూర్తి అని, అల్లాహ్ పంపిన హితబోధ అందరి కోసమని దివ్య ఖుర్ఆన్ ప్రకటిస్తున్నప్పుడు ఆ ప్రకటనను స్వీకరించి ఇస్లామును తమదిగా ఎందుకు భావించరాదు?

ఇస్లాం ఒక ప్రత్యేక వర్గం వారికే సొంతం అని ఎందుకు అనుకోవాలి?

## సత్యం పట్ల విముఖత

విజ్ఞాన సాంకేతిక శాస్త్రాలు అనేక కొత్త కొత్త ఆవిష్కరణలు సాధించాయి. విద్యుచ్ఛక్తి, రేడియో, టెలివిజన్, టెలిఫోన్, వైర్‌లెస్, అనేక ఎలక్ట్రానిక్ యంత్రాలు, రైళ్ళు, విమానాలు, వగైరా. వీటి ద్వారా అందరూ ప్రయోజనం పొందుతున్నారు. ఇవన్నీ విదేశీయుల ఆవిష్కరణలని భావించి వీటిని వదులుకోవడం లేదు కదా. అదే విధంగా కమ్యూనిజం, సోషలిజం, సెక్యులరిజం, ప్రజాస్వామ్యం వగైరా సిద్ధాంతాలను కూడా వదులుకోవడం లేదు. ఈ సిద్ధాంతాలు విదేశీయులవనీ లేదా వీటిని మన జాతివారు కాదు పరాయి జాతి వారు రూపొందించారని వీటిని దూరం చేసుకోవడం లేదు.

విజ్ఞాన సాంకేతిక శాస్త్రాల ఆవిష్కరణలు, వాటిని సాధించినది ఎవరైనా వాటివల్ల అందరూ ప్రయోజనం పొందుతున్నారు. చరిత్ర, భౌగోళిక శాస్త్రం, సంస్కృతీ నాగరికతల ఆధునిక పద్ధతులు పరాయి జాతుల కృషి ఫలితాలని భావించి వాటిని త్యజించడం లేదు కదా!

అలాంటప్పుడు ఇస్లాం విషయంలో పక్షపాతం ఎందుకు? ఇస్లాం ప్రపంచంలోని ప్రతి జాతి కోసం వచ్చింది. విశ్వ సృష్టికర్త ఇస్లాంను ప్రపంచంలోని ప్రతి జాతి కోసం పంపాడు. ప్రపంచంలో వచ్చిన ప్రవక్తలందరూ బోధించినది ఇదే. చిట్ట చివరన మహాప్రవక్త ముహమ్మద్ (స) ప్రపంచ ప్రజలను ఉద్దేశిస్తూ ఇస్లాంను ప్రబోధించారు. దివ్యఖుర్‌ఆన్ మరియు ప్రవక్త (స) ప్రవచనాల రూపంలో ఇస్లాం సురక్షితంగా ఉంది. దైవం స్వయంగా ప్రళయం వరకు ఇస్లాం రక్షణ బాధ్యత స్వీకరించాడు. ఇస్లాం స్వచ్ఛమైన రూపంలో భద్రంగా ఉందనడానికి చరిత్ర సాక్ష్యం - అలాంటప్పుడు ఇస్లాం గురించి అధ్యయనం చేయాలి కదా! ఇస్లాం ద్వారా జీవితాలను, కుటుంబాలను, సమాజాన్ని, సంస్కృతి నాగరికతలను, రాజకీయాలను చక్కదిద్దుకునే ప్రయత్నం సులభసాధ్యం.



సృష్టికర్త, విశ్వప్రభువు పంపిన ఈ అత్యున్నత సౌభాగ్యాన్ని ఉపయోగించుకుని ప్రయోజనాలు పొందాలని ఇస్లాం పిలుస్తుంది.

## మానవ ఉన్నతి

ఇస్లాం మనిషికి అత్యున్నత స్థానాన్ని ప్రసాదించింది. ఉన్నత గౌరవాదరాలు కట్టబెట్టింది. భూమ్యాకాశాలలోని సమస్త సృష్టిరాసుల్లో మనిషి హోదా అత్యున్నతమని ఇస్లాం ప్రకటించింది. సృష్టిలో మనిషి అత్యున్నత జీవి. పరమాణువు మొదలు పర్వతం వరకు, నీటిచుక్క మొదలు మహా సముద్రం వరకు, చీమ మొదలు ఏనుగు వరకు, సూర్యచంద్రనక్షత్రాలు అన్నీ, వృక్షరాసులన్నీ, జంతుజాలమైనా, దైవదూతలు లేదా మరే సృష్టి అయినా అన్నింటి కన్నా మనిషి స్థాయి ఉన్నతమైనది. ఇస్లాంలో మనిషి దేవునికి ప్రతినిధి. దేవుడు తన సృష్టిలో తేజోమయ సృష్టి అయినా దైవదూతలను కూడా మనిషి ముందు సాష్టాంగపడమన్నాడు. అందువల్ల మనిషి దేవుని ముందు తప్ప మరెవ్వరి ముందయినా తల వంచడం, మరెవ్వరికైనా దాస్యం చేయడం, తన అవసరాలు, కోరికలు తీర్చమని మరెవ్వరినయినా పిలువడం, దేవుడు కాక ఇతరులు కూడా ఆగ్రహానుగ్రహాల సామర్థ్యం కలవారని భావించడం, నిర్మాణ విచ్ఛిన్న శక్తిసామర్థ్యాలు దేవునికే కాక ఇతరులకూ ఉన్నాయిని తలచడం, ఇలాంటి ధోరణులు స్వయాన మనిషికే అవమానకర మైనవి. మనిషి అందరికన్నా అధికుడు. కేవలం సృష్టికర్తకు మాత్రమే దాసుడు. ఈ అత్యున్నత స్థానాన్ని మనం ఎందుకు గుర్తించడం లేదు? మనిషి కన్నా తక్కువ స్థాయి కలిగిన, మనిషి కన్నా న్యూనతరమైన, మనిషిని సేవించడానికి ఉనికిలో ఉన్న వాటిని మనం ఆరాధించడం తగునా! మనిషి తన నిజ స్థాయి హోదాలు గుర్తించాలి. మనిషి తనను తాను గుర్తించడం ద్వారా సత్యాన్ని గుర్తించగలడు. మనిషి ఆత్మగౌరవాన్ని అలవరచుకోవాలి. అప్పుడే విశ్వవ్యవస్థ కూడా మనిషిని గౌరవిస్తుంది. ప్రపంచంలోనే కాదు, ఆకాశాలలోనూ గుర్తింపు లభిస్తుంది.

## సోదర భావం

ఇస్లాం సోదర భావాన్ని ప్రోత్సహించింది. సౌభ్రాత్ర పాఠాలు చది వించింది. మనుషులు - వారు ఏ కాలానికి చెందిన వారయినా, ఏ దేశానికి చెందిన వారయినా, ఏ జాతికి, ఏ తెగకు, ఏ వర్గానికి చెందిన వారయినా, ఎలాంటి వృత్తి, ఉపాధి కలిగిన వారయినా, ఏ వర్ణం వారయినా, ఏ భాష మాట్లాడే వారయినా అందరూ సోదరులే. అందరూ ఒకే జంట నుంచి పుట్టిన వారు. వారిలో ఎక్కువ, తక్కువలు లేవు. జన్మ రీత్యా కాని, వృత్తి రీత్యా కాని, వర్ణం రీత్యా కాని ఏ విధంగానూ ఎవరూ ఎవరికీ తక్కువ కాదు. నిమ్నోన్నత భావాలు, అంటూ ముట్టూ తప్పుడు పద్ధతులు, అనాచారాలు, మానవాళికి అవమానాలు. ఈ వివక్షను ఇస్లాం నిర్మూలిస్తుంది. ఇవి సహించరానివి.

## దివ్య ఖుర్‌ఆన్ బోధనలు

మేము మిమ్మల్ని వంశాలు, తెగలుగా చేసాము. ఒకరినొకరు గుర్తిం చాలని అలా చేశాము. ఈ జాతులు తెగలు, నిమ్నోన్నతలు, గౌరవపరాభవాలను సూచించేవి కావు. కేవలం గుర్తింపు కొరకు ఉద్దేశించినవి మాత్రమే. ఆధిక్యతకు ఒకే ఒక్క ప్రమాణం ఉంది. అదేమిటంటే దేవుని పట్ల ఎవరు ఎంత ఎక్కువగా విధేయతను, విశ్వాసాన్ని చూపుతారో వారు దేవుని దృష్టిలో అంతగా ఔన్నత్యం, గౌరవాదరాలు పొందేవారు. దేవుని పట్ల ఎవరు అవిధేయత, తిరస్కారాలను చూపుతారో వారు దేవుని దృష్టిలో అధములు అవుతారు.

ఇదీ ఇస్లాంలో ఉన్న సమానత్వం. ఈ సోదరభావం, ఈ ఉన్నత స్థాయి హోదాలు ఇస్లాం మనకు ప్రసాదిస్తూంది. మహాప్రవక్త ముహమ్మద్ (స) పవిత్ర జీవితాన్ని అధ్యయనం చేయండి. హితబోధను పొందడానికి ఇస్లాంను పరిశీ లించండి. మనోమస్తిష్కాలలో ఎలాంటి వెలుగు చోటుచేసుకుంటుందో, హృదయసీమ ఎలా తేజోమయమవుతుందో, అంతరాత్మకు ఎలాంటి సంతృప్తి లభిస్తుందో మీరే చూస్తారు.



## ఇస్లాం - వసుధైక కుటుంబం

ఒకే వసుధైక కుటుంబం, ప్రపంచమంతా ఒకే సమాజంగా ఏర్పడా లంటే ఇస్లామీయ సిద్ధాంతం - దేవుడు ఒక్కడే, మనుషులొక్కటే, వారి వ్యవస్థ ఒక్కటే- ఈ సిద్ధాంతం ద్వారా వసుధైక కుటుంబం సాధ్యం. నేడు పాశ్చాత్య సంస్కృతి విషయమై పాశ్చాత్య మేధావులే నిరాశానిస్పృహలకు గురై ఉన్నారు. యూరోపియన్ సిద్ధాంతాలు అవి అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులలో మాదిరిగా పెట్టుబడిదారి వ్యవస్థ రూపంలో ఉన్నవి గాని, లేక రష్యా, చైనాల మాదిరిగా కమ్యునిజం, సోషలిజం, సెక్యులరిజం, ప్రజాస్వామ్యం, వగైరా రూపాలలో ఉన్నవి గాని లేక మరో కొత్త రూపంలో ఉన్నవి గాని వాటి దృక్పథాల వల్లనే వాటిల్లుతున్న చేదు ఫలితాలు చూసి ప్రపంచ వ్యాప్తంగా మేధావులు తీవ్ర నిరాశానిస్పృహలకు గురయిఉన్నారు.

జాతులు, తెగలు, సమాజాలు, చివరకు వ్యక్తుల మధ్య విద్వేష వైషమ్యాలు ఎందుకు చోటుచేసుకుంటున్నాయి? ఒకరు ఇంకొకరిని అంతం చేయా లన్న క్రోధాన్ని ఎందుకు ప్రదర్శిస్తున్నారు? మనిషి నైతిక ప్రమాణాలు ఎందుకు పతనమవుతున్నాయి. మానవ సమాజాలు తోడేళ్ళ గుంపుల మాదిరిగా హీన స్థాయికి ఎందుకు దిగజారుతున్నాయి అని ఆలోచిస్తే, ఈ పాశ్చాత్య సంస్కృతి కట్టుకున్న పుణ్యమే అని అర్థమవుతుంది.

ఈ సంస్కృతి, ఈ సిద్ధాంతాలు సామాజిక రుగ్మతలకు చికిత్స చేయలేవు. నిజానికి స్వయంగా ఈ సిద్ధాంతాలలోనే రోగాలు దాగి ఉన్నాయి. సామాజిక రుగ్మతలకు చికిత్స కేవలం సత్యధర్మం ద్వారానే సాధ్యం. ప్రాంతీయ, జాతి పరమైన, వంశపరమైన, భాష పరమైన, వర్గ పరమైన, వృత్తి పరమైన సంకుచిత భావాల ఊబి నుంచి బయట పడాలంటే విశాల హృదయాన్ని మానవీయ మనస్తత్వాన్ని పెంపొందించుకోవాలనుకుంటే, ఇస్లాంను అధ్య యనం చేయడం ఎంతయినా అవసరం.

## పాపాలను ప్రక్షాళనం చేసే ఇస్లాం

ఇస్లాం ప్రత్యేకత ఏమంటే అది మనిషిని నిరాశానిస్పృహలకు గురి కానీయదు. ఇస్లాం స్వీకరించడానికి ముందు, మనిషి చేసిన పాపాలను, దేవుని పట్ల చూపిన అవిధేయతా తిరస్కారాలను  ఇస్లాం మన్నిస్తుంది. ఇస్లాం స్వీకరించి దైవవిధేయతా మార్గాన నడువడం ప్రారంభించిన మనిషి గత పాపా లను ఇస్లాం ప్రక్షాళనం చేస్తుంది. మనిషి వల్ల ఏదయినా అపరాధం జరిగిపోతే, లేదా పాపాల ఊబిలో పడిపోతే, ఆ పాపాలకు శిక్ష అనుభవిస్తే గాని వాటిని వదిలించుకోవడం కుదరదనడానికి లేదు. పశ్చాత్తాప పడి మంచి మార్గానికి మరలే అవకాశం జీవితాంతం ఉందని ఇస్లాం చెబుతుంది. ఇది ఇస్లాం బోధన. ఆశావాదంతో తొణికిసలాడే బోధన. మనిసి నిరాశావాదిగా మారకుండా రక్షించే బోధన. ఒకసారి అపరాధం చేసినా,  శాశ్వత  అపరాధిగా మారకుండా కాపాడే బోధన - తిరస్కారులు, అపరాధులకు కూడా కారుణ్యఛాయను ప్రసాదించే బోధన.

## దౌర్జన్యాన్ని తొలగించి, న్యాయాన్ని స్థాపించే ధర్మం

ఇస్లాంను  అధ్యయనం  ఎందుకు  చేయాలి? ఎందుకు ఇస్లాం పట్ల ఆసక్తి చూపాలి?

ఎందుకంటే, ఇస్లాం దౌర్జన్యాన్ని అంతమొందిస్తుంది. జీవన రంగాలన్నింటా, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తుంది. సమాజంలో న్యాయాన్ని స్థాపిస్తుంది.  భావావేశాలు, ఆలోచనలు, విశ్వాసాలు, నైతిక ప్రమాణాలు, నడవడి,  ఆరాధనలూ,  ఆచారాలు,  వ్యవహార శైలి, అలవాట్లు, వ్యాపారం, రాజకీయాలు,  జీవనరంగాలన్నింటా  దౌర్జన్యాన్ని, అత్యాచారాలను పెకలించి వేస్తుంది. న్యాయాన్ని స్థాపిస్తుంది. సమాజంలోని ప్రతి వర్గాన్ని వెనుకబాటు నుంచి బయటికి లాగి ఉన్నత స్థాయికి చేరుస్తుంది. సమాజంలో కొన్ని వర్గాలు సాంఘికంగా వెనుకబడి ఉన్నాయి. కొన్ని ఆర్థికంగా వెనుకబడి ఉన్నాయి. కొన్ని రాజకీయంగా ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. కొన్ని ధార్మికంగా అణచి



వేతకు గురి అవుతున్నాయి.  కొందరు పుట్టుకరీత్యా హీనకులస్తులనీ, అంటరానివారని ఈసడింపులకు గురవుతున్నారు.  ఇస్లాం ఈ వర్గాల పట్ల సానుభూతి చూపుతుంది.  దౌర్జన్యాలు, అత్యాచారాలు, అణచివేతలనుంచి కాపాడి వారికి అన్ని విధాల న్యాయం చేస్తుంది.

ప్రపంచంలోని బాధిత వర్గాలన్నింటికి,  వారు  ఎలాంటి  దౌర్జన్యానికి గురయిన వారయినా సరే,  వారికి ఇస్లామీయ కారుణ్య ఛాయలో చోటు లభిస్తుంది.  న్యాయాన్ని  కోరే వ్యక్తులు, వర్గాలు, ఒకసారి ఇస్లాంను కూడా అధ్యయనం చేసుకోవాలి.

## మానసిక పవిత్రతకు, వ్యక్తిత్వ నిర్మాణానికి దోహదపడే ధర్మం

ఇస్లాం పట్ల ఆసక్తి ఎందుకు చూపాలంటే, ఇస్లాం మనిషిని తోటి మనుషుల (వారు బతికి ఉన్న వారు కాని, మరణించిన వారు కాని) దాస్యం నుంచి, దేవీదేవతల,  ధార్మిక గుత్తాధిపతుల చక్రవ్యూహం నుంచి రక్షిస్తుంది. ఈ విషయమై దేవుడు ఇలా సెలవిచ్చాడు:

"నా దాసులు నన్ను పిలిచినప్పుడు నేను వారి పిలుపును వింటాను."

ఇంకా ఇలా సెలవిచ్చాడు:

"నేను మీ బృహద్ధమని కన్నా అతి దగ్గరగా ఉన్నాను."

మనిషి చేసిన కృత్రిమ చక్రవ్యూహం నుంచి బయటపడి దేవుని దాసునిగా మారడమే సాఫల్యానికి ఏకైక మార్గం. అలాంటి వారు దేవునికి సాటిగా మరెవ్వరిని నిలబెట్టరు.

## ఇస్లామీయ బోధనలు హేతుబద్ధమైనవి

ఇస్లాంను ఎందుకు అధ్యయనం చేయాలంటే, కేవలం ఇస్లాం ఒక్కటే మానవ ప్రవృత్తికి పరిపాటి అయిన ధర్మం.  హేతుబద్ధ విమర్శలకు సరితూగే ధర్మం. ఇస్లామీయ విశ్వాసాలు, ఆరాధనలు, నైతిక బోధనలు, సామాజిక

విషయాలు, ఆర్థిక నిబంధనలు, రాజకీయ శాసనాలు, వ్యక్తిగత జీవనాన్ని చక్కదిద్దే పద్ధతులు, సామూహిక జీవనాన్ని సన్మార్గాన నడిపే కట్టుబాట్లు - జీవితంలోని ఏ రంగానికి సంబంధించిన ఇస్లామీయ బోధనలయినా సరే అవి పూర్తిగా హేతుబద్ధత కలిగి ఉన్నాయి. వైజ్ఞానిక, సైంటిఫిక్ అంశాలు కూడా ఈ బోధనలకు విరుద్ధంగా లేవు. ఇస్లాం వైజ్ఞానిక వివేకాలను మరింత ప్రోత్సహి స్తుంది. దీనితోపాటు సైన్సును, దుర్వినియోగపరచకుండా కట్టడి చేస్తుంది. సైన్సుకు సంబంధించిన కార్యక్షేత్రాలు, పరిధి, పరిమితులను నిర్దేశిస్తుంది. అలోచనలను, ప్రమాణాలను, పరిశీలనలకు కావలసిన మౌలిక పునాదులు ప్రతిపాదిస్తుంది. అనుభవాలు, దృష్టాంతాలపై ఆలోచనలకు ప్రేరణ ఇస్తుంది. విశ్వవ్యవస్థలోని వాస్తవాల వైపునకు దారిచూపుతుంది.

సమస్యలను పరిష్కరించుకోవాలని భావిస్తుంటే, వ్యక్తిగత, సామాజిక, నైతిక, రాజకీయ పతనాన్ని నిరోధించాలని తలుస్తుంటే, ఆధునిక సాంస్కృతిక చిక్కుముడుల నుండి బయటపడాలని ఉంటే ప్రస్తుత నాగరికతలోని రుగ్మతల నుంచి రక్షణ పొందాలని ఆలోచిస్తుంటే, ధర్మం పట్ల శ్రద్ధ చూపక తప్పదు. ఆధునిక విద్యావిజ్ఞానాలు, సైన్సు టెక్నాలజీల సవాళ్లను స్వీకరించే ధర్మాన్ని అధ్యయనం చేయక తప్పదు.

## ఇస్లాం సంపూర్ణ జీవన వ్యవస్థ

ఇస్లాంను ఎందుకు అధ్యయనం చేయాలంటే, అది సంపూర్ణ జీవన సంవిధానం. నిజాయితీగా, ఇస్లాం పట్ల శ్రద్ధ చూపడం ఎందుకు అవసరమంటే, ఇందులో సఫల జీవనాన్ని గడిపే బోధనలున్నాయి.

కొన్ని విశ్వాసాలు, కొన్ని ఆలోచనలు, కొన్ని, పుక్కిటి పురాణాలు, కొన్ని కథలు, గాథలు, కొన్ని ఆరాధనారీతులు, కొన్ని సాంఘీక కట్టుబాట్లు అన్ని ధర్మా లలోనూ కనబడతాయి. కొన్ని ధర్మాలలో ఒక పార్శ్వం ప్రముఖంగా ఉంటే, మరికొన్ని ధర్మాల్లో వేరొక పార్శ్వం ప్రముఖంగా ఉంటుంది.



కాని, ఇస్లాంలో-విశ్వాసాలు, ఆరాధనాలు, నైతికత, సామాజిక జీవనం, ఆర్థిక విధానాలు, రాజకీయ సామూహిక జీవనం - అన్నింటా వ్యక్తిగత, సామాజిక వ్యవహారాలన్నింటా అన్ని రంగాలలో సంపూర్ణమైన సమగ్ర మైన మార్గదర్శకాన్ని ఇస్తుంది. నియమ నిబంధనలతోబాటు వివరణాత్మక ఆదేశాలు ఇస్తుంది.

ఇస్లామీయ బోధనలు సైంటిఫిక్, సిస్టమాటిక్ బోధనలు. ఈ బోధనలలో స్పష్టమైన సమతుల్యం ఉంది. స్త్రీపురుషుల హక్కులు, బాధ్య తలు, వ్యక్తి, సమాజాల హక్కులు బాధ్యతలు, అన్నిటా సమతుల్యంతో కూడిన బోధనలు, సంతోష విషాదాలలో, సంపద బీదరికంలో, ప్రతి పరిస్థితిలో వర్తించే హితబోధలు ఉన్నాయి.

ప్రతి భావావేశానికి తగిన విధంగా కార్యపరిధులు, మనిషిలోని శక్తి సామర్థ్యాలు, యోగ్యతలకు తగిన అవకాశాలు, ప్రతి వర్గానికి మార్గదర్శకం, హితబోధ ఇందులో ఉన్నాయి.

విశాల హృదయంతో ఇస్లాంను అధ్యయనం చేయండి. ఇతర మతాలు ధర్మాలను కూడా దృష్టిలో ఉంచుకొని తులనాత్మకంగా అధ్యయనం చేయండి. సర్వసృష్టికర్తను హితబోధకై ప్రార్థిస్తూ, నిజాయితీతో, సత్యాన్వేషణ దృష్టితో ఇస్లాంను అధ్యయనం చేయండి. సత్యాన్ని తప్పక మీరు గుర్తిస్తారు.

- ః సమాప్తం ః-

# మా ప్రచురణలు

1. దివ్యఖుర్ఆన్
2. ఖుర్ఆన్ అవగాహనం (30వ భాగం)
3. దివ్యఖుర్ఆన్ (30వ భాగం)
4. హదీసు వెలుగు
5. హదీసు వెలుగు (అరబీ మూలంతో)
6. ప్రవక్త ప్రవచనం(అరబీ మూలంతో)
7. ఇస్లామీయ జీవన సరళి
8. మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం)
9. ఇస్లాం అపార్థాల మబ్బుల్లో
10. ఇదియే ఇస్లాం
11. నేను ఆరాధించే ఇస్లాం
12. వెన్నెల తెరలు
13. సందేహాలు-సమాధానాలు
14. జుమా ప్రసంగాలు
15. సంకెళ్ళు
16. ప్రభువు పిలుస్తున్నాడు
17. ఆధునిక ఆర్థిక సిద్ధాంతాలు
18. ధర్మపథంలో జీవనరథం
19. ఇస్లాం శిక్షణ
20. ఆరాధనలు
21. నమాజ్ పుస్తకం
22. ఇస్లామ్ ప్రవక్త ముహమ్మద్
23. ఇస్లామ్ మరియు అజ్ఞానం
24. సాక్ష్యం మానవాళి సమక్షంలో
25. ఇస్లాం రాజకీయ సిద్ధాంతం
26. హేతువు కాంతిలో దైవప్రవక్త
27. ప్రవక్త సందేశం
28. ఖుర్ఆన్ అవగాహనకు మూలసూత్రాలు
29. భవబంధాలు మోక్షానికి ప్రతిబంధకాలా?
30. అంటరానితనం
31. ఆదర్శమూర్తి
32. శ్రేయస్కరమార్గం
33. మరణానంతర జీవితం
34. ధర్మ సంస్థాపనం
35. నమాజ్
36. ఇస్లాం పరిచయం
37. ముఖ్య హితవులు
38. కారుణ్య వ్యవస్థ
39. దివ్యఖుర్ఆన్ ముహమ్మద్ రచనకాదు
40. పరదా ప్రగతికి ప్రతిబంధకమా?
41. యదార్థమేది?
42. దైవ నియమావళి
43. లోకశాంతి
44. మతము - రాజకీయం
45. నిర్మాణం - విచ్ఛిన్నం
46. ముస్లిం పర్సనల్ లా
47. ఈమాన్ వాస్తవికత(ఖుత్బాత్ భాగం-1)
48. ఇస్లాం వాస్తవికత (ఖుత్బాత్ భాగం-2)
49. ఆరాధనల వాస్తవికత(ఖుత్బాత్ భాగం-3)
50. జకాత్ వాస్తవికత (ఖుత్బాత్ భాగం-4)
51. హజ్ వాస్తవికత (ఖుత్బాత్ భాగం-5)
52. కలిమయే తయ్యిబా అర్థం
53. అల్ ఫాతిహా (తఫ్హీముల్ ఖుర్ఆన్)
54. ఇస్లామీ మతధర్మం
55. పెట్టుబడిదారీ-సామ్యవాదం-ఇస్లాం
56. ఇస్లాం దృష్టిలో మద్యనిషేధం
57. ధర్మపథం
58. సత్యధర్మం
59. ఖురానీ గాథలు
60. దైవప్రవక్తలు (1వ భాగం)
61. దైవప్రవక్తలు (2వ భాగం)
62. దైవప్రవక్తలు (3వ భాగం)
63. దైవప్రవక్తలు (4వ భాగం)
64. నీతి కథలు (1వ భాగం)
65. నీతి కథలు (2వ భాగం)
66. నీతి కథలు (3వ భాగం)
67. నీతి కథలు (4వ భాగం)
68. ఈ తల్లి ఒడిలో...
69. బుష్రా ఉత్తరాలు
70. ప్రియమైన అమ్మకు...
71. తీర్పులు
72. విరిసిన మొగ్గలు
73. మణిహారం (1వ భాగం)
74. మణిహారం (2వ భాగం)
75. మహనీయుల బాట (1వ భాగం)
76. మహనీయుల బాట (2వ భాగం)
77. నికాహ్ ప్రసంగం
78. జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర-1
79. జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర-2
80. జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర-3
81. దివ్యగ్రంథంలో దైవప్రవక్త
82. దైవదాస్యమే మానవ ఔన్నత్యం
83. మానవ హక్కులు
84. జాతీయ సమైక్యత
85. ఇస్లాం ప్రబోధిని (మొదటి భాగం)
86. ఇస్లాం ప్రబోధిని (రెండవ భాగం)
87. ఇస్లాం ప్రబోధిని (మూడవ భాగం)
88. మానవులంతా ఒక్కటే
89. బైబిల్‌లో ముహమ్మద్
90. మానవులు - సమస్యలు
91. దైవమార్గంలో సతత సమరం-జిహాద్
92. ప్రియ ప్రవక్త (సఅసం)
93. మానవసేవ
94. టెర్రరిజం-ఇస్లామీయ బోధనలు
95. మాటల ముత్యాలు
96. హజ్రత్ సాలిమ్ (రజి)
97. సామాజిక న్యాయం ఇస్లాంలోనేసాధ్యం
98. ఇస్లామీయ పరిభాషలో జిహాద్
99. రండి! ఈ ప్రపంచాన్ని మారుద్దాం!
100. భారతీయ సమాజంలో పరమత సహనం
101. నవయుగం నవతరం
102. భారత దేశంలో ఇస్లామీ సందేశం
103. ఇస్లాం ఉగ్రవాదానికి వ్యతిరేకం
104. సత్యాన్వేషణ
105. మానవుల్లో సోదరభావం
106. శాంతి ఎలా స్థాపించబడుతుంది
107. పరలోక భావన భారతీయ సాంప్రదాయాలు
108. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి)
109. హజ్రత్ ఉమర్ ఫారూఖ్-యె-ఆజమ్
110. హజ్రత్ ఉస్మాన్ గని (రజి)
111. హజ్రత్ అలి (రజి)
112. ప్రవక్త (స) వారి ప్రాణమిత్రులు
113. అమెరికాలో నవముస్లిముల వాస్తవ గాథలు
114. ఇస్లాం అధ్యయనం ఎందుకు చేయాలి?
115. నిన్ను నీవు తెలుసుకో
116. స్త్రీయే సంస్కరణ
117. బాలశ్రామికులు
118. జమాఅతె ఇస్లామీ హింద్ ప్రాధాన్యతలు
119. దైవదౌత్య పరిసమాప్తి
120. ధర్మపథంలో అవరోధాలు

*వివరాలకు :*

తెలుగులో ఇస్లామీయ సాహిత్యానికి ప్రముఖ కేంద్రం

**తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్**

సందేశభవనం, లక్కడ్‌కోట్, ఛత్తాబజార్,
హైదరాబాద్-500 002. ఫోన్:**24564583**
e-mail: tiphyderabad@rediffmail.com